## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:02 | ఆదివారం ఆగస్ట్ 09, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

### మెటాకు కేంద్రం ఆదేశాలు




- డీప్‌ఫేక్‌లపై చర్యలు తీసుకోండి: మెటాకు కేంద్రం ఆదేశం
- సోషల్ మీడియా కంటెంట్‌కు సంస్థలే బాధ్యత
- జూబావీపై కూడా కేంద్రం చర్చలు
- భారత చట్టాలపై మెటాను కేంద్రం ప్రశ్నించింది
- ఇన్‌స్టాగ్రామ్ రికమండేషన్ అల్గోరిథమ్‌పై ఆరా
- డీప్‌ఫేక్‌లను అడ్డుకునేందుకు చర్యలు ఉన్నాయన్న మెటా

2లో

## ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

### యువతకు మోదీ పిలుపు



- యువత సమస్యలకు పరిష్కారాలు చూపాలి: మోదీ
- సవాళ్లను అవకాశాలుగా మార్చాలి
- నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి
- మార్పులకు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలి
- దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి
- యువత నిర్ణయాలు వికసిత్ భారత్‌కు కీలకం
- ప్రతి నిర్ణయంలో దేశ ప్రయోజనాలు చూడాలి
- మహిళల ప్రాతినిధ్యం పెరగాలి: మోదీ
- 'పరం ప్రజ్ఞ' ఏఐ సూపర్ కంప్యూటింగ్ కేంద్రం ప్రారంభం

దేశ యువతరం సామర్థ్యాలపై తమకు ఎంతో విశ్వాసం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ దిశగా సాగే మన దేశ ప్రయాణానికి వారి అవసరం ఎంతో ఉందని తెలిపారు. అయితే, ఏ తరం వారైనా దేశ బాధ్యతను విస్మరించొద్దని సూచించారు. ఐఐటీ దిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ప్రధాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మోదీ ప్రసంగించారు. "ఐఐటీ దిల్లీ గ్రాడ్యుయేట్ల పట్ల గర్వంగా ఉంది. ఇప్పుడు చదువు పూర్తిచేసుకుని మీరు (విద్యార్థులు) అడుగుపెట్టే బయటి ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. సాంకేతికత దగ్గర్నుంచి అనేక రంగాల్లో విస్తృత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాబోయే 20-30 ఏళ్లలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండాలి. నిత్య విద్యార్థిలా నేర్చుకోవాలి. అలాంటి వారే విజేతలుగా నిలుస్తారు" అని మోదీ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.


పేజి 2లో ▶

## నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:



- ప్రియాంక ఆరోగ్యం అత్యంత విషమం
- ఐసీయూలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని
- ఆప్నియా టెస్ట్‌కు శరీరం సహకరించలేదు
- సోడియం స్థాయిలు 160కి పైగా
- కుమార్తె బతికేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- ఘటనపై ప్రియాంక తండ్రి తీవ్ర ఆవేదన
- ప్రమాదంలో ప్రియాంకకు తలకు తీవ్ర గాయాలు
- మద్యం మత్తులో కారు ఢీకొట్టినట్లు ఆరోపణలు
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది

2లో



# అమరావతికి అభివృద్ధి వేగం

# నెలాఖరులోగా

## 2 ప్రధాన ప్రాజెక్టులు ప్రారంభం

**రాజధాని అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెలాఖరులోగా రెండు కీలక ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అమరావతి నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.**

అమరావతి: చట్ట వ్యతిరేకంగా ఏం చేసినా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ఘుఅసతీఘుఝఎబ) హెచ్చరించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా బస్టాండ్‌లు, రహదారుల వెంట నిరసనలు చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. గొడ్డలి పార్టీ నిరసనల్లో రౌడీలు, గంజాయ్ బ్యాచ్‌లు తప్ప ఒక్కరైనా డీఎస్సీ అభ్యర్థులు ఉంటున్నారా అని మండిపడ్డారు. కర్నూలులో ఇవాళ కదం తొక్కిన వారంతా మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులేనని తెలిపారు. గొడ్డలి పార్టీ చేసే నష్టం వల్ల.. ఉపాధ్యాయులు ఐక్యంగా తమ ఆత్మగౌరవం చాటారని సీఎం అన్నారు

"ఆర్థిక వ్యవహారాలపై విడుదల చేసిన శ్వేతపత్రం ప్రజల్లోకి బాగా వెళ్లింది. ప్రజెంటేషన్‌పై 10 గంటలు అధ్యయనం చేశా. ఆర్థిక పరిస్థితి ప్రజలకు వివరిస్తేనే అర్థం చేసుకుంటారు. నెలాఖరులోగా రెండు ప్రధాన ప్రాజెక్టులు ప్రారంభిస్తాం. వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అనకాపల్లి వరకూ ఈనెలలోనే సాకారం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వచ్చే ఏడాది విశాఖ వరకూ తీసుకెళ్తాం. ఈ నెలలోనే అమరావతికి సంబంధించి రెండు కీలక ప్రారంభాలు ఉన్నాయి. సీడ్ యాక్సిస్ ప్రారంభంతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ అందుబాటులోకి వస్తాయి. వర్షాకాలంలోనూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల రెండు రోజుల్లో శ్రీశైలం నిండి, ఆ తర్వాత సాగర్‌కూ నీరొచ్చే అవకాశముంది" అని సీఎం తెలిపారు.

- అమరావతిలో అభివృద్ధి పనులకు వేగం
- నెలాఖరులోగా రెండు కీలక ప్రాజెక్టుల ప్రారంభం
- సీడ్ యాక్సిస్ అందుబాటులోకి
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ సిద్ధం
- వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యం

## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్‌ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

2లో

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు




2లో

**సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు**
**రైతులు ఆరుతడి పంటలనే వేయాలి**
**సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి**

ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.



## టీచర్లపై బురదజల్లే చర్యలు సహించడం

- మెగా డిఎస్సీని ..దగా డిఎస్సీ అంటే ఎలా
- అసలు డిఎస్సీ అంటే ర్జతం తెలియని వరే విమర్శలు
- కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే నిందలేస్తారా
- కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డిఎస్సీ టీచర్ల ధర్నా

2లో

## వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

- రెండు ఏళ్ల కూటమి పాలనలో సుపరిపాలన
- వైసీపీ హత్యా రాజకీయాన్ని తిప్పికొట్టాలి
- బీసీలకు వెన్నెముకగా నిలిచిన తెదేపా
- పారిశ్రామిక ప్రగతితో యువతకు భవిష్యత్తు
- మెగా డిఎస్సీతో వేలాది ఉద్యోగాలు

**మంగళగిరి, ఆగష్టు 08 (సదా మీకోసం):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, నారా లోకేష్ కష్టంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని మండిపడ్డారు.



2లో

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు



తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు
నీటి వాటాల విషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది
నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి
మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# సంపాదకీయం

## గాంధీ గర్వించే 'దేశద్రోహులు'!

'ఏ దేశ పౌరులలోనైనా మహోన్నతులు ఎవరు? ప్రజాహితాన్ని పట్టించుకోని పాలకులను ప్రశ్నించేవారు, అధికారానికి ఎట్టి పరిస్థితులలోను మోకరిల్లనివారు, దేశ స్వాతంత్ర్యాన్ని, జాతి గౌరవాన్ని కాపాడేందుకు, అవసరమైతే ప్రభుత్వాన్ని సైతం ఎదిరించేందుకు వెనుకాడనివారే నిక్కమైన దేశభక్తులు, గొప్ప పౌరులు' -- ఇవి, ఫ్రెంచ్ రచయిత ఆల్బర్ట్ కామూ ఉద్ఘాటించిన సత్యాలు.

ఇరవయో శతాబ్ది బ్రిటిష్ చరిత్రకారులలో అగ్రగణ్యుడైన ఏజేపీ టేలర్ ఆధునిక జర్మనీ, ఆధునిక బ్రిటన్, ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాలు, లార్డ్ బీవర్ బ్రూక్ మీడియా సామ్రాజ్యంపై పలు పుస్తకాలు రాశారు. అయితే అన్నిటిలోకి తనకు బాగా ఇష్టమైన పుస్తకం 'ఏక్టవ ఎతీశీబఎశ్రీవ మీుఎవతీం' అని ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. గ్రేట్ బ్రిటన్ విస్తరణవాద, సామ్రాజ్యవాద విదేశాంగ విధానాలను వ్యతిరేకించిన బ్రిటిష్ రాజనీతిజ్ఞుల గురించిన అధ్యయనాలే ఆ విశిష్ట గ్రంథం.

19వ శతాబ్ది ఉదారవాద రాజకీయవేత్త జాన్ బ్రైట్ ఆ రాజనీతిజ్ఞులలో ఒకరు. బ్రైట్ మహాశయుడు ఒక సార్వకాలిక మహావక్త. కామన్స్ సభలో పార్లమెంటరీ సంస్కరణలు, విదేశాలలో బ్రిటిష్ సైనిక జోక్యాలకు వ్యతిరేకంగా ఆయన ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చేశాయి, పాలకులకు దడ పుట్టించాయి. ప్రభుత్వ విధానాలపై ఆయన విమర్శలు టోరీలను కోపావేశులను చేశాయి. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా బ్రైట్ వదరుతున్నాడని వారు ఆరోపించారు. ఆ అభియోగంపై ఆ ఉదారవాద రాజనీతిజ్ఞుడు తీక్షణంగా ప్రతిస్పందించాడు: 'నేను మీ కంటే ఎక్కువగా ఆంగ్లేతరుడిని, దేశ వ్యతిరేకిని ఎలా కాగలను? నేను ఈ గడ్డపై పుట్టలేదా? నేను కూడా మీరు వచ్చిన ఇంగ్లీష్ వంశం నుంచే రాలేదా? నా కుటుంబం ఈ దేశ భద్రత, శ్రేయస్సుకు కట్టుబడలేదా? నాకు ఉన్న సిరి సంపదలు ఏవైనా మీ ఆస్తిపాస్తుల మాదిరిగానే మన మాతృభూమి సుపరిపాలనపైనే ఆధారపడి ఉన్నాయి కదా. మరి ఈ దేశ వ్యవహారాలకు సంబంధించిన ఒక అంశంపై తోటి దేశస్థుడు ఒకరు భిన్నాభిప్రాయాన్ని కలిగి ఉన్నాడనే కారణంతో అతడిని దేశ ద్రోహి, జాతి వ్యతిరేకి అని మీరు ఎలా అంటారు?'

నేను ఈ మాటలను మూడు దశాబ్దాల క్రితం మొట్టమొదటిసారి చదివినప్పుడు నా మనసులో నాటుకుపోయాయి. ముఖ్యంగా 'దేశ ద్రోహి' లేదా 'దేశ వ్యతిరేకి' (యాంటీ--నేషనల్) అనే నిందాపూర్వకమైన తిట్టు నా యవ్వనకాల భారతదేశంలో సర్వత్రా వినిపిస్తుండేది. సాక్షాత్తూ మన ప్రధానమంత్రే స్వయంగా ఆ దూషణ పదాన్ని ఉపయోగించారు. 1971లో భారీ మెజారిటీతో అధికారాన్ని గెలుచుకున్న ఇందిరాగాంధీ క్రమంగా నిరంకుశ పాలకురాలిగా పరిణమించారు. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకపోయారు. రాజ్యాంగ వ్యవస్థలు, సంస్థలు అన్నిటినీ తన అధికారానికి దాసోహం చేసుకున్నారు. భారత జాతీయ కాంగ్రెస్‌ను తన కుటుంబ సంస్థానంగా మార్చివేశారు. ఇందిర పాలనా విధానాలను స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక ప్రజానాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రశ్నించారు. ఆయనతో సహా ప్రతిపక్ష నాయకులు చాలామందికి విదేశీ నిధులు అందుతున్నాయని ఇందిర ఆరోపించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తన విమర్శకులను దేశ వ్యతిరేకులు అని నిందించారు. మోదీ సర్కార్ విధానాలను వ్యతిరేకించే వారికి ప్రత్యర్థి దేశమైన పాకిస్థాన్ నుంచి ఆర్థిక లబ్ధి సమకూరుతుందని లేదా అమెరికా వ్యాపార దిగ్గజం జార్జి సోరోస్ తరఫున వ్యవహరిస్తున్నారని ప్రధానమంత్రి మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనను, మెజారిటేరియన్ విధానాలను వ్యతిరేకించేవారిని 'తుక్డే తుక్డే గ్యాంగ్'గా అభివర్ణిస్తున్నారు. ఈ సువిశాల భారతదేశాన్ని మరోసారి ముక్కలు చెక్కలు చేసేందుకు విదేశీ ప్రభుత్వాల తరఫున వ్యవహరిస్తున్నారని కూడా విమర్శిస్తున్నారు. 'అర్బన్ నక్సల్స్', 'మెకాలే పుత్రులు' సహా మరెన్నో నిందాపూర్వక మాటలతో దూషిస్తున్నారు.

ఈ దూషణలు, ఆరోపణలు అన్నీ నిరాధారమైన అనుమానాలే. ఒక స్పష్టమైన మానసిక రుగ్మతకు అవి తార్కాణాలు. ప్రశ్న పత్రాల లీక్‌లతో సహా ప్రభుత్వ విద్యావ్యవస్థలోని అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అశేష విద్యార్థుల నిరసనలపై సంఘ్ పరివార్ విమర్శలు ఆ అనుమానాస్పద ఆలోచనా విధానానికి తాజా నిదర్శనాలు. భారతీయులను రెండు వర్గాలుగా విభజించడం సంఘ్ పరివార్‌కు చెందిన అతి జాతీయవాదులకు పరిపాటి. మొదటి వర్గం దేశభక్తులు. వీరు జాతిశ్రేయస్సుకు అంకితమయినవారు. రెండో వర్గం దేశద్రోహులు. వీరు విశ్వాసఘాతకులు. మాతృభూమి ఉన్నతికి వ్యతిరేకులు. మోదీ ప్రభుత్వ మద్దతుదారులు మొదటివర్గం కిందకు వస్తారు. ప్రభుత్వ విధానాలతో విభేదించేవారు రెండో వర్గం కిందకు వస్తారు. అప్పుడప్పుడూ భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసేవారు సైతం దేశద్రోహుల కిందే లెక్క.

విద్యార్థుల నిరసనల సందర్భంలో 'దేశద్రోహి' అనే నిందాపూర్వక మాటలోని ద్వేషపూరిత కపటత్వం సుస్పష్టంగా కనిపిస్తున్నది. నేహా దీక్షిత్ ఇటీవల 'హిమల్'లో రాసిన ఒక వ్యాసంలో, ఆ నిరసనల్లో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ విద్యార్థిని ఒకరు చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు: 'నాకు ఊహ వచ్చినప్పటి నుంచీ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారంతా 'దేశద్రోహులే' అన్న తిరస్కారపూరిత మాట వింటున్నాను. అయితే జాతీయ ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీక్‌లు, వాటికి కారణమైన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చేందుకు దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ చేసిన ప్రయత్నాలు అవగతమైన తరువాత నేను ఒక సత్యాన్ని గ్రహించాను-- లీక్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు దేశద్రోహులు కారని, భారత ప్రభుత్వమే దేశద్రోహానికి పాల్పడుతోందని'. నిండు సత్యం ఉన్న నిశిత వ్యాఖ్య ఇది, సందేహం లేదు.

ప్రభుత్వాన్ని అధిక్షేపించేందుకు వ్యంగ్యాన్ని ఉపయోగించుకోవడం ప్రస్తుత విద్యార్థి నిరసనల విలక్షణ విశేషం. ఈ యువ నిరసనకారులకు తెలియకపోవచ్చుగానీ దేశ పాలకులను నిలదీసేందుకు తాము ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యంగ్యాత్మక అవహేళనలకు గౌరవార్హమైన పూర్వ దృష్టాంతాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులు విదేశీ ప్రభుత్వాల నుంచి ఆర్థిక లబ్ధి పొందుతున్నారని ఇందిరాగాంధీ ఆరోపించినప్పుడు స్వతంత్ర పార్టీ ఎంపీ పిలూ మోదీ ఒకరోజు 'నేను సీఐఏ ఏజెంట్‌ను' అని రాసి ఉన్న ప్లకార్డును మెడకు కట్టుకుని లోక్‌సభకు వచ్చారు. దశాబ్దాల అనంతరం మోదీ సర్కార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా నిరసనలు ప్రజ్వరిల్లినప్పుడు బెంగళూరులో ఒక బహిరంగ సభకు స్వాతంత్ర్యానంతర భారతీయ సాహిత్య దిగ్గజాలలో ఒకరైన గిరీశ్ కర్నాడ్ 'నేనూ అర్బన్ నక్సల్‌నే' అని రాసి ఉన్న ఒక ప్లకార్డును మెడకు కట్టుకుని వచ్చారు. అధికారాన్ని వెటకారం చేయడంలో ఈ విలక్షణ సంప్రదాయాన్ని విద్యార్థి నిరసనకారులు మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లారు.

నిజమైన జాతీయవాది ఎవరు? ఆగ్నేయాసియా దేశాలలో జాతీయోద్యమాలను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆంగ్లో--ఐరిష్ రాజకీయ శాస్త్రవేత్త బెనిడిక్ట్ ఆండర్సన్ ఒకసారి ఇలా రాశారు: 'ఇంట సొంత పౌరులపైన, బయట విశాల ప్రజానీకానికి వ్యతిరేకంగా తమ సొంత దేశం లేదా ప్రభుత్వం పాల్పడుతున్న నేరాలకు సిగ్గుపడనివారు, పడలేనివారు ఒక నిజమైన జాతీయవాది కాడు, కాలేడు కూడా. ఆండర్సన్ భావనతో గాంధీ, అంబేడ్కర్ అంగీకరించి ఉండేవారు. భారతీయ సమాజంలో సర్వత్రా ఉన్న అసమానతలు, జాతి పురోభివృద్ధికి ఆటంకమవుతున్నాయని, బ్రిటిష్ వలసపాలన నుంచి విముక్తమయ్యే లోగానే సామాజిక అంతరాలు, ఆర్థిక అసమానతలను అంతమొందించే కృషి ఆరంభమవ్వాల్సిన అవసరం ఉందని గాంధీ, అంబేడ్కర్ ఇరువురూ భిన్నరీతుల్లోనే అయినప్పటికీ, పూర్తిగా గుర్తించారు. మరీ ముఖ్యంగా నిమ్న కులాల వారు ఎదుర్కొంటున్న అణచివేతలు, మహిళలకు మానవ హుందాను నిరాకరిస్తోన్న సామాజిక దురాచారాలు, దౌష్ట్యాలు శిఖరసమానులైన ఆ మానవీయులను అమితంగా వ్యాకులపరిచాయి. వివక్షలు, అన్యాయాల నుంచి వారిని విముక్తం చేసేందుకు ఆ ఇరువురూ దృఢ సంకల్పంతో కృషి చేశారు.

పరాయి పాలనను వదిలించుకుని, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా వ్యవస్థీకృతమైన భారత్, కుల అస్తిత్వాలను, జెండర్ అసమానతలను నిషేధించిన రాజ్యాంగాన్ని శిరసావహిస్తోంది. అయినప్పటికీ నిత్య జీవితంలోను, రాజ్య వ్యవహారాలలోను, విశాల సమాజ జీవితంలోను వివక్షలు, అన్యాయాలు కొనసాగుతూనే ఉన్నాయి.

### టీచర్లపై బురదజల్లే

# చర్యలు సహించడం

మొదటిపేజీ తరువాయి

వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని కొండారెడ్డి బురుజు నుంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు – న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతోన్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను ఖండిద్దాం అంటూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది నూతన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంటే మీనింగ్ తెలియని వాళ్లు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని వారు నేడు విమర్శించడం సిగ్గు చేటన్నారు. డీఎస్సీ పరీక్షలు రాయని వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు.. ఆరు నెలల్లో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులతో పెట్టుకొని 11 సీట్లకు పరిమితమైందని.. టీచర్స్‌ను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీ పీఠం మళ్లీ కదిలిస్తామని హెచ్చరించారు.

# వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

మొదటిపేజీ తరువాయి

**అరాచకాలపై ఆగ్రహం**

గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారని మంత్రి సవిత విమర్శించారు. శవయాత్రలు, పాదయాత్రల పేరుతో సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. పలాసాలో దానయ్య యాదవ్ కుటుంబానికి భరోసా ఇవ్వకుండా, నిందితులకు కొమ్ముకాయడం దారుణమని అన్నారు. శ్రీకాకుళంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందిపై వైసీపీ నేత దౌర్జన్యాన్ని ఖండించారు. అధికారం కోసం సొంత బంధువులను, కార్యకర్తలను బలి తీసుకోవడం వైసీపీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు.

**పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన**

తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బీసీ, బడుగు, బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇస్తోందని తెలిపారు. "వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం పనులను వేగవంతం చేశామని, అమరావతి, పోలవరం నిర్మిస్తూనే రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**మెగా డిఎస్సీతో పారదర్శకత**

అధికారంలోకి రాగానే పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనేనని, దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం వంటి హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అలజడులు రేపే పార్టీలను ప్రజలు శాశ్వతంగా దూరంగా పెట్టాలని సవిత పిలుపునిచ్చారు.

# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు.

ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.

కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్‌ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్‌ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు,

ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్పిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించడం మాత్రమే కాదు..

"మార్పు అనేది సవాళ్లు, అవకాశాలతో కూడుకుని ఉంటుంది. జీవితం మనకు ఎన్నో సమస్యలు తీసుకొస్తుంది. కానీ, ఆ సమస్యలే అవకాశాలు కల్పిస్తాయి. మీకు పెద్ద సవాలు ఎదురైనప్పుడు దాన్ని చూసి భయపడకండి. దాన్ని చిన్న చిన్న భాగాలుగా విడదీసి చూడండి. కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యమే సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు. అందుకే, ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలి" అని మోదీ సూచించారు.

"ప్రతి తరానికి జాతీయ బాధ్యత ఉంటుంది. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కూడా భాగస్వామి కావాలి. వచ్చే 30-35 ఏళ్లలో మీరు ఏం చేస్తున్నారన్నదే.. వికసిత్ భారత్‌ను నిర్ణయిస్తుంది. అందువల్ల మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరే.. ఈ దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనేది ఆలోచించాలి. దేశ ప్రయోజనాల కోసం మనం ఏం చేయగలమనేది ప్రశ్నించుకోవాలి" అని ప్రధాని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. పతకాలు స్వీకరించిన వారిలో ఒకరిద్దరే మహిళలు ఉన్నారని, వీరి సంఖ్య ఎక్కువగా ఉంటే బాగుండేదని మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన 'పరం ప్రజ్ఞ'ను ఆయన ప్రారంభించారు.

# డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో డీప్‌ఫేక్ వీడియోలు.. బాలలపై లైంగిక వేధింపుల మెటీరియల్ పై 'మెటా' ప్రతినిధుల బృందంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. ఇందులో భాగంగా డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోవాని మెటా (వీమ్ఖు)ను కేంద్రం ఆదేశించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఉండే కంటెంట్‌కు ఆయా సంస్థలే బాధ్యత వహించాలని పేర్కొంది. భారత చట్టాలకనుగుణంగా మెటా మాధ్యమాలు ఎంత మేరకు నడుచుకుంటున్నాయన్నదానిపై అధికారులు ఆ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ రికమండేషన్ అల్గోరిథమ్‌ల గురించి ఆరా తీశారు.

కంపెనీ ప్రతినిధులతో జరిపిన సమావేశాల ఫలితాలను సమీక్షించిన తర్వాత తదుపరి చర్యలపై కార్యాచరణను ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కూడా స్థానిక చట్టాలను పాటిస్తున్నాయా లేదా అనే విషయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. చర్చల్లో భాగంగా.. తమ ప్లాట్‌ఫామ్‌లలోని డీప్‌ఫేక్‌ల (ఐవవజూఖుఎవం)పై కేంద్రం వ్యక్తం చేసిన ఆందోళనలపై మెటా స్పందించింది. అటువంటి కంటెంట్‌ను నిలిపివేసేందుకు తమ వద్ద పలు పరిష్కారాలు ఉన్నాయని తెలిపింది.

ప్రధాని మోదీ విడుదల చేసిన ఓ వీడియో సందేశాన్ని ఫేస్‌బుక్ కొన్ని గంటల పాటు నిలిపివేసినందుకు సమన్లు జారీ చేయడంతో దాని మాతృసంస్థ 'మెటా' ప్రతినిధుల బృందం భారత్‌కు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోని ఇతర కంటెంట్‌పైనా కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోంది. మెటా ప్రపంచ వ్యవహారాల హెడ్ జోయెల్ కప్లన్ నేతృత్వంలోని బృందంతో.. కేంద్ర ఐటీమంత్రి అశ్వినీ వైష్ణవ్ సహా పలువురు అధికారులు చర్చిస్తున్నారు.

# నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం ఘటనలో ఇటీవల తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ప్రియాంకకు ఆప్నియా టెస్ట్ చేయడానికి వైద్యులు ప్రయత్నించగా.. ఆమె శరీరం సహకరించకపోవడంతో విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

"మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. ఆప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమండ్రి ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది" అని కంటతడి పెట్టారు.

ఏం జరిగిందంటే..?

తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్‌ఎల్ వైద్య కళాశాలలో కర్నూలుకు చెందిన ప్రియాంక డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థితో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా.. అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆంద్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టారు. తరువాత మరోసారి బలంగా ఢీకొట్టి.. పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో బుధవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

### సాగునీటి ప్రాజెక్టులకు

# 5వేల కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని



పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణెళి లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

# ఆదివాసుల అస్తిత్వ పరిరక్షణ మన బాధ్యత

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 8 భద్రాచలం:**

"ఆదివాసీ" అంటే ఒక ప్రాంతంలో ప్రాచీన కాలం నుండి నివసిస్తున్న మూలవాసులు. భారతదేశంలో ఆదివాసి సమాజాలు వేల సంవత్సరాలుగా నివసిస్తున్న అత్యంత ప్రాచీనమైన సమాజాలు. ప్రకృతితో సహజీవనం చేస్తూ,అడవులను సంరక్షిస్తూ విలువైన సంస్కృతి సాంప్రదాయాలు, భాషలు జానపద విజ్ఞానాన్ని తరతరాలుగా అందించిన సమాజం వీరిది. ఆధునిక అభివృద్ధి పట్టణీకరణ, సాంకేతికీకరణ గనుల తవ్వకాలు, అటవీ విధానాల మార్పులు, భాషలు కనుమరుగవ్వడం, వంటి కారణాలవల్ల ఆదివాసుల అస్తిత్వం నేడు సవాళ్లను ఎదుర్కొంటుంది. అందువల్ల ఆదివాసుల అస్తిత్వ పరిరక్షణ ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత.

ఆదివాసుల అస్తిత్వం అంటే ఏమిటి?

ఆదివాసుల అస్తిత్వం అంటే వారి భూమి,అడవి, వనరులు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, స్వీయ గుర్తింపు,సామాజిక హక్కులు, స్వయం నిర్ణయ అధికారాన్ని కాపాడుకోవడం

ఆదివాసుల ప్రత్యేకతలు:-

**ప్రకృతితో సహజీవనం:-**

లిఆదివాసులు అడవిని తల్లిగా,కొండలను దేవతలుగా,నదులను జీవనాధారంగా భావిస్తారు. చెట్లను విచక్షణ రహితంగా నరకకుండా,జంతువులను అనవసరంగా వేటాడకుండా, ప్రకృతి సమతుల్యతను కాపాడే జీవనతత్వం నేటి పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలుస్తుంది.

**మాతృభాషల వైవిధ్యం:-**

భారతదేశం ప్రపంచంలోఅత్యధిక భాష వైవిధ్యం కలిగిన దేశాలలో ఒకటి. ఆ వైవిధ్యానికి ఆదివాసీ మాతృభాషలు ప్రధాన ఆధారం. దేశవ్యాప్తంగా వందలాది ఆదివాసి తెగలు తమ ప్రత్యేక మాతృభాషలు మాండలికాలను తరతరాలుగా సంరక్షిస్తూ తమ సంస్కృతి సంప్రదాయాలు, జానపద సాహిత్యం జీవన విధానాన్ని కొనసాగిస్తున్నాయి. ఆదివాసి భాషలు ప్రధానంగా నాలుగు భాషా కుటుంబాలకు చెందినవి

లిద్రావిడ భాషా కుటుంబం:-కోయ, గోండి, కుయి,కొలామి మొదలైన భాషలు.

లిఆస్ట్రో-ఆసియాటిక్ ( ముండా) కుటుంబం:- సంతాలి, ముండారి,హో,ఖరియా మొదలైన భాషలు.

లిఇండో-ఆర్యన్ కుటుంబం:-భిలి, హోల్బి వంటి కొన్ని ఆదివాసి భాషలు.

గొప్ప జానపద సాహిత్యం సంగీతం నృత్య సంప్రదాయాలు:-

ఆదివాసి సమాజం తన విశిష్టమైన జానపద



సాహిత్యం, సంగీతం, నృత్యం, సంప్రదాయాల ద్వారా భారతీయ సంస్కృతికి అపూర్వమైన సేవలను అందించింది. ఈ కళారూపాలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాకుండా వారి చరిత్ర జీవనతత్వం ప్రకృతితో ఉన్న అనుబంధం సామాజిక విలువలను ప్రతిభింబించే సజీవ వారసత్వం. ఆదివాసీల జానపద సాహిత్యంలో పురాణ గాథలు, వీర గాథలు, జానపద కథలు, సామెతలు, పొడుపు కథలు, ఆశీర్వాద గీతాలు, వివాహ గీతాలు, వంట పాటలు లాలి పాటలు వంటి అనేక మౌఖిక సాహిత్య ప్రక్రియలు ఉన్నాయి.

ఇవి మౌఖిక సాంప్రదాయం ద్వారా తరతరాలకు సంక్రమిస్తూ వారి చరిత్రను సంస్కృతిని సజీవంగా నిలబెట్టాయి. ఆదివాసి సంగీతం ప్రకృతి స్వరాలతో మమేకమై ఉంటుంది. డోలు, డప్పు,తుడుం, కొమ్ముబూర,వేణువు వంటి సాంప్రదాయ వాద్యాలతో ఆలపించే ప్రతి గీతం శ్రమను మైమరిపించి, వారి భావోద్వేగాలకు జీవన అనుభవాలకు అద్దం పడుతుంది.

ఔషధ మొక్కలపై సంప్రదాయ జ్ఞానం:-

ఆదివాసి సమాజాలు శతాబ్దాలుగా ప్రకృతితో సహజీవనం చేస్తూ ఔషధ మొక్కలపై అపారమైన సంప్రదాయ జ్ఞానాన్ని సంపాదించాయి. ఈ జ్ఞానం మౌఖిక సంప్రదాయం ద్వారా తరతరాలకు సంక్రమిస్తూ,నేటికి అనేక ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణకు ఆధారంగా ఉంది. అడవులలో లభించే అనేక ఔషధ మొక్కల గుణగణాలపై వారికి విశేషమైన అవగాహన ఉంది. జ్వరం, జలుబు,దగ్గు, గాయాలు, చర్మ వ్యాధులు,పాము లేదా కీటకాల కాట్లు వంటి సాధారణ ఆరోగ్య సమస్యలకు అడవిలో లభించే ఆకులు,వేర్లు, బెరడు,పండ్లు,గింజలు, పూలతో సహజ . ఔషధాలను తయారు చేసే సంప్రదాయం ఆదివాసులలో విస్తృతంగా కనిపిస్తుంది.

సామూహిక జీవన విధానం పరస్పర సహకారం:-

ఆదివాసి సమాజ జీవన విధానంలో సామూహికత పరస్పర సహకారం సమానత్వం ప్రధాన విలువలుగా నిలిచాయి. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ఆదివాసి జీవన తత్వానికి ప్రత్యేక లక్షణం. కుటుంబం, బంధుత్వం, గ్రామ సమాజం పరస్పర అనుబంధంతో కలిసి జీవించడం వారి సంస్కృతికి బలమైన పునాది. వ్యవసాయ పనులు, పండుగలు వివాహాలు సామాజిక కార్యక్రమాలు వంటి సందర్భాలలో గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేస్తారు ఈ సహకార భావం సమాజంలో పరస్పర విశ్వాసాన్ని, సోదర భావాన్ని బాధ్యతగా పెంపొందిస్తుంది. ప్రకృతి పునరులను ఉమ్మడి ఆస్తిగా భావించి, భావితారాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంరక్షిస్తారు.

అస్తిత్వానికి ఎదురవుతున్న సవాళ్లు:-

లిభూములు కోల్పోవడం నిర్వాసితత్వం.

లిఅడవుల నరికివేత, గనులు తవ్వకాలు.

లిమాతృభాషలు కనుమరుగయ్యే ప్రమాదం.

లివిద్య, ఆరోగ్యం ఉపాధి అవకాశాల కొరత.

లిసంప్రదాయ జ్ఞానం,కళల క్షీణత.

లిఅభివృద్ధి పేరుతో సాంస్కృతిక విఘాతం.

అస్తిత్వ పరిరక్షణ ఎందుకు అవసరం,:-

లిభారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడేందుకు.

లిజీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణకు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడానికి. భావితరాలకు ఆదివాసుల వారసత్వాన్ని అందించడానికి.

మన బాధ్యత:-

లిఆదివాసుల భూమి, అటవీ హక్కులను గౌరవించడం.

లిమాతృభాషా ఆధారిత విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం.

లిఅభివృద్ధి కార్యక్రమాల్లో వారి అభిప్రాయాలకు గౌరవం ఇవ్వడం.

లిఆదివాసులపై వివక్షను నిర్మూలించడం.

లివారి కళలు, హస్తకళలు, సంప్రదాయ జ్ఞానాన్ని ప్రోత్సహించడం.

లియువతలో ఆదివాసుల చరిత్ర, సంస్కృతిపై అవగాహన పెంపొందించడం.

ఆదివాసుల అస్తిత్వాన్ని కాపాడడం అంటే కేవలం ఒక వర్గాన్ని రక్షించడం కాదు,భారతదేశపు సాంస్కృతిక సంపదను, ప్రకృతి,వారసత్వాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం. అభివృద్ధి మరియు పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటిస్తూ, ఆదివాసుల హక్కులు, సంస్కృతి భాష, జీవన విధానాన్ని గౌరవించినప్పుడే నిజమైన సమానత భారత నిర్మాణం సాధ్యమవుతుంది.

" ఆదివాసుల అస్తిత్వ పరిరక్షణ మన బాధ్యత మాత్రమే కాదు భావితరాల పట్ల మన కర్తవ్యం".

(ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ప్రత్యేక వ్యాసం)

సరియం రాజ్యలక్ష్మి

# ఘనంగా చైర్మన్ పత్యనాయక్. జన్మదిన వేడుకల్.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమనగల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఇరువురికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

విద్యార్థుల మధ్య చైర్మన్ పత్య నాయక్ జన్మదిన వేడుకలు

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ తన జన్మదినాన్ని కస్తూరి పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో ఆత్మీయంగా గడిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే



పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధితో పాటు విద్య, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తనవంతు కృషి చేస్తానని పత్య నాయక్ తెలిపారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో, యువతలో అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

శివలింగానికి శుభాకాంక్షలు

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం జన్మదిన వేడుకలను కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శివలింగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, హలీం, వెంకటయ్య, పూసల సత్యం, రాజుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పత్య నాయక్, అవ్వారి శివలింగంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లారెడ్డిపేట జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ వినతి.

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 08**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షులు పంజసంపత్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం గుర్తించి ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ ఇచ్చిన ప్రతి పత్రికలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ సీనియార్టీ ప్రకారంగా ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా ఎన్నో కథనాలు రాస్తూ సమాజంలో ప్రజలను ఉత్తేజపరుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పనిచేస్తున్నటువంటి పాత్రికేయులు తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసినటువంటి పాత్రికేయులను మరువకుండా సంస్థ కార్డు ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు




కేటాయించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసును సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరడమైనది. మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయునది జర్నలిస్టులకు న్యాయం జరగాలని సంస్థ కార్డు ఉన్న ఇండ్ల స్థలం కేటాయించాలని కోరుతున్నాం. ఆర్థిక పరిస్థితులు బాగా లేక జర్నలిస్టుల అనేక కథనాలు రాసి కుటుంబ పోషణ న సైతం భారంగా మారి ప్రాణాలు సైతం తీసుకున్నటువంటి జర్నలిస్టులు ఉన్నారు ఒక్కసారి ముఖ్యమంత్రి ఆలోచించాలని ఈ సందర్భంగా మేము కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ తో పాటుగా పోతుల గాంధీబాబు రెడ్డి మల్ల సత్యనారాయణ పుల్లూరి సత్యం జనగామ రమేష్ ఏర్పుల నారాయణ క్లబ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి

**డిసిసి జిల్లా కార్యదర్శి బాణావత్ శంకర్ నాయక్ ....**

**వెల్దండ,ఆగష్టు,09(జనసముద్రం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బాణావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం ఏర్పా టు చేసిన విలేక రుల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడారు.. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభివృద్ధి చేస్తున్నార ని తెలిపారు. నిరంతరం పర్యవేక్షిస్తూ ముందుకు సాగు తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,200 కరెంటు




బిల్లు, పెళ్లయిన ఆడపిల్లలకు లక్ష రూపాయల నగదు అందజేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలి పారు. రెండవసారి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మె ల్యేగా చేసి మంత్రిగా చూడాలన్నది తన కళాని తెలి పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్షపతి నాయక్ లస్కర్ నాయక్ లు ఉన్నారు.

# చేనేత రంగాన్ని బలోపేతం చేయాలి.

**ఎంపీ మల్లు రవికి కాంగ్రెస్ నేతల వినతి**

**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

రాష్ట్రంలో చేనేత కార్మికులను ఆదుకోవడానికి చేనేత రంగాన్ని బలోపేతం చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కాంగ్రెస్ నాయకులు అభ్యర్థించారు. హైదరాబాదులోని ఎంపీ నివాసంలో శనివారం ఎంపీ డాక్టర్ మల్లురవిని రాష్ట్ర కాంగ్రెస్ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు. మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎంపీ కి వారు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం ఇప్పటికే పలు



సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, కార్మికుల రుణమాఫీ కూడా చేసిందని వారు గుర్తు చేశారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు.

# ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ రమేష్

**వెల్దండ,ఆగష్టు,09(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ సిద్ధగొని రమేష్,ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు, అనంతరం సర్పంచ్ సిద్ధగోని రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు ముఖ్యంగా సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుతోపాటు అంగన్వాడి, మహిళ సమాఖ్య భవనం నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ సిద్ధగోని రమేష్ విజ్ఞప్తి చేశారు, స్పందించిన ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో



మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ గణేష్ గౌడ్, వార్డు సభ్యులు కోరుపురి శేఖర్,కాలే వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

# చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 8, 2026:**

చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు అర్హులైన అభ్యర్థులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయం లలో దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, సికిల్ సెల్, తలసేమియా, హేమోఫోలియా, బీడీ కార్మికులు, బీడీ టెకెదర్లు, బోదకాలు, డయాలసిస్, చేనేత కార్మికులు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం, కుల ధ్రువీకరణ పత్రం, యు డి ఐ డి / సదరం



ధ్రువీకరణ పత్రం జత చేయాలని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# విజన్ స్కూల్లో బోనాల సందడి..

**మెట్‌పల్లి, జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

విజన్ స్కూల్లో బోనాల పండుగ సందర్భంగా మహాలక్ష్మమ్మ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నత్తి శేఖర్, ప్రిన్సిపల్ గజ్జి మహేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




విద్యార్థులందరూ ఆటపాటలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి, సంప్రదాయాలను కొనసాగించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.



# రాజీనామా బాటలో మున్సిపల్ కౌన్సిలర్లు ?

**అధికారుల తీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి**
**వార్డుల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయంటూ ఆవేదన**
**శానిటేషన్, చెత్త సేకరణపై తీవ్ర అసహనం**
**కౌన్సిలర్లుగా మమ్మల్ని అధికారులు లెక్క చేయడం లేదు**




**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా ఆగస్టు 08 :**
జగిత్యాల పట్టణ బల్దియాకు ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం కొలువుదీరి ఆరు నెలలు కూడా పూర్తికాకముందే మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది.
తమ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, అధికారులు తమ మాటలను పట్టించుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.
ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది సక్రమంగా వార్డులకు రావడం లేదని, చెత్త సేకరణ వాహనాలు ప్రతిరోజూ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.
వార్డుల ప్రజలకు అవసరమైన పలు మున్సిపల్ సేవలు, ముఖ్యంగా మోటేషన్ పనులు, పేరు లో సవరణలు, టాక్స్ రివిజన్, లకు అధికారుల సహకారం లేకపోవడంతో చేయలేకపోతున్నామని వారు వాపోతున్నట్లు సమాచారం.
ఇటీవల కురిసిన వర్షాలతో పలు వార్డుల్లో నీరు నిలిచి, మురుగు కాలువలు చెత్తతో నిండిపోయినప్పటికీ వాటిని శుభ్రం చేసేందుకు సిబ్బందిని పంపాలని పలుమార్లు కోరినా స్పందన అంతంతమాత్రంగానే ఉందని కౌన్సిలర్లు లోలోపల మదనపడుతున్నట్లు తెలుస్తోంది.
గతంలోనూ ఇదే అంశంపై కౌన్సిలర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేయగా, మున్సిపల్ చైర్‌పర్సన్ వారితో మాట్లాడి అధికారులు పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని, తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించినట్లు సమాచారం.
అయితే పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని కొందరు కౌన్సిలర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**వివక్షకు గురవుతున్న మైనార్టీ వార్డు కౌన్సిలర్...!**
జగిత్యాల పట్టణంలో కౌన్సిలర్లకు ప్రాధాన్యత లభించడం లేదనేది ఒకవైపు అయితే మరోవైపు మైనార్టీ వార్డులలో కౌన్సిలర్లుగా గెలిచినవారు తీవ్ర వివక్షకు గురవుతున్నామని బాధపడుతున్నారు..
ఎన్నికల్లో మాపై పోటీ చేసి ఓడిపోయిన వారికి వార్డుపనులలో అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఓడిన అభ్యర్థులు మాకు అగ్రశ్రేణి నాయకుల అండ ఉందని వార్డులో మామటే చెల్లుబాటు అవుతుందని అంటున్నట్లు తెలుస్తోంది..
ఉదాహరణకు వార్డులలో ఇచ్చిన ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో ఓ కౌన్సిలర్ ప్రతిపాదించిన వారికి కాకుండా అతని చేతిలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ప్రతిపాదించిన వారికి మంజూరైనట్లు విశ్వాసనీయ సమాచారం..

**రాజీనామా చేస్తేనే సమస్యకు పరిష్కారమా?**
"వార్డుల్లో ప్రజలకు మేమేం సమాధానం చెప్పాలి? అధికారులు సహకరించకపోతే కౌన్సిలర్‌గా ఉండి ప్రయోజనం ఏమిటి?" అంటూ కొందరు కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా పరిస్థితి ఇలాగే కొనసాగితే కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేయడమే మేలనే ఆలోచనలో కొందరు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
అయితే ఈ రాజీనామా అంశం ఎంతవరకు కార్యరూపం దాల్చుతుందో వేచి చూడాల్సి ఉంది. అధికారులు--కౌన్సిలర్ల మధ్య నెలకొన్న ఈ అంతర్గత ఆధిపత్య పోరు చివరకు ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో జగిత్యాల లో ఆసక్తికరంగా మారింది.

# డీడీఎన్ అర్చకులకు 1వ తేదీన వేతనాలు అందించడం అభినందనీయం

**అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ**





**హనుమకొండ ఆగస్టు 8 (జనసముద్రం)**
డీడీఎన్ అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని కళాభారతి కళ్యాణ మండపంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీడీఎన్ అర్చకుల సమావేశం ధూప దీప నైవేద్యం వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి వెంకటాద్రి స్వామి అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ధూప దీప నైవేద్యం రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు అన్నవజ్జుల ప్రసాద్ శర్మ, అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, జాక్ కన్వీనర్ డీవీఆర్ శర్మ, ప్రధాన కార్యదర్శి వేగ్గలం సంతోష్ శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణ స్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అన్నవజ్జుల ప్రసాద్ శర్మ మాట్లాడుతూ డీడీఎన్ అర్చకుల ఐక్యతే లక్ష్యంగా సంఘం పనిచేస్తోందన్నారు.అర్చకులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు.అర్చకుల సంక్షేమం కోసం గత ప్రభుత్వాల హయాంలో జరిగిన కృషిని ఆయన గుర్తుచేశారు.డీవీఆర్ శర్మ మాట్లాడుతూ అర్చకులు గ్రూపు రాజకీయాలు, ట్రేడ్ యూనియన్ మనస్తత్వాన్ని విడనాడి ఐక్యంగా పనిచేయాలని అన్నారు.కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పాటిస్తూ నిత్య విధులను బాధ్యతగా నిర్వహించాలని, భక్తులను ఆదరించి ధర్మ ప్రచారం చేయాలని సూచించారు.ఆలయాల్లో ఆర్జిత సేవలను పెంచి ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని, తద్వారా అర్చకులకు ఉద్యోగ భద్రత, వేతన పెంపు సాధ్యమవుతుందని తెలిపారు.గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6,700 దేవాలయాలు డీడీఎన్ స్కీమ్‌లో ఉన్నాయని తెలిపారు. 2007లో డీడీఎన్ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి అర్చకులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందలేదని, ప్రస్తుతం ప్రభుత్వం క్రమం తప్పకుండా 1వ తేదీన వేతనాలు అందించడం అర్చకుల పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధకు నిదర్శనమని అన్నారు.2015లో వరంగల్ వేదికగా రూ.6 వేల వేతనాన్ని అమలు చేయడం జరిగిందని, 2022లో అర్చక ఉద్యోగ జాక్ తరపున చేసిన విజ్ఞప్తి మేరకు రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఎన్నికల కోడ్ కారణంగా అప్పట్లో అమలు కాలేదని, 2023లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో రూ.10 వేల వేతనం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడిగా డీడీఎన్ అర్చకుడు జక్కాపురం నారాయణ స్వామి నియమితులవడం అర్చక సమాఖ్య సాధించిన విజయమని అన్నారు.అర్చకుల భవిష్యత్తుకు అడ్డంకిగా ఉన్న 'స్కీమ్' అనే పదాన్ని తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని, 99వ పీఆర్‌సీని అమలు చేయాలని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.డీడీఎన్ అర్చకులు కోడ్ ఆఫ్ కండక్ట్ పాటిస్తూ నిత్య విధులను సమర్థంగా నిర్వహించాలని, ఆలయాల్లో ఆర్జిత సేవలను పెంచి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఆలయాల ఆదాయం పెరిగితే అర్చకులకు ఉద్యోగ భద్రతతో పాటు వేతనాల పెంపు సాధ్యమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సుమారు 200 మంది మండల ప్రతినిధులు, అర్చక సమాఖ్య మాజీ అధ్యక్షులు ఏటూరి ఆంజనేయచారి, సత్యనారాయణమూర్తి, ఓరుగంటి మాధవాచార్యులు, తిరుక్కువల్లూర్ శ్రీనివాసమూర్తి, బస్మంగి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని చాటిన సెయింట్ థామస్ విద్యార్థులు





**ఎల్కతుర్తి, ఆగస్టు 8 (జనసముద్రం)**
సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన చిన్నారులు తలపై అందంగా అలంకరించిన బోనాలను ఎత్తుకొని ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు.సంప్రదాయ పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, బోనాల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.మన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి, పండుగలు, ఆచారాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.చిన్ననాటి నుంచే తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని తెలుసుకొని, దానిని భవిష్యత్ తరాలకు అందించేలా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు.బోనాల వేడుకల ద్వారా విద్యార్థుల్లో ఆనందంతో పాటు మన సంప్రదాయాలపై అవగాహన పెరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మద్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగంమొగిలి సరితతో పాటు ఉపాధ్యాయులు లావణ్య, ఆశా బేగం, రమేష్, కృష్ణ, సురేష్, లలిత, సుమలత, కావ్య, గీత, కవిత, కళ్యాణి, రక్షణ, స్వప్న, రమ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# నేడు మినుకు వెంకటరామయ్య ఇందిరమ్మ దంపతుల మనవరాలు నామకరణం సందర్భంగా అన్నదానం

**గురు శ్రీవల్లి నామకరణం సందర్భంగా అన్నదానం**
**తాత వెంకట్రామయ్య అవ్వ ఇందిరమ్మ**
**తండ్రి చంద్రశేఖర్, తల్లి హరిత**






**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 08**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులు వారి పల్లి మండల ప్రపంచ ప్రసిద్ధి చెందిన ముగ్గురాయి ఘనులు ఉన్న మంగంపేట గ్రామం నివాసులు పెద్దలు మినుకు వెంకట్రామయ్య ఇందరమ్మ దంపతుల తృతీయ కుమారుడు మినుకు. చంద్రశేఖర్, తృతీయ కోడలు హరిత, చంద్రశేఖర్ హరిత దంపతుల ముద్దుల కుమార్తె గురు శ్రీవల్లి నామకరణం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు అద్భుతమైన ప్రత్యేకమైన అన్నసంతర్పణ దాతలు మినుకు. వెంకట్రామయ్య మినుకు. ఇందిరమ్మ, వీరి తృతీయ కుమారుడు చంద్రశేఖర్ తృతీయ కోడలు హరిత దంపతులు

# మార్కాపురంలో పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ





**డా. షేక్ మహబూబ్ వలి సారథ్యంలో నాలుగు కుటుంబాల చేరిక**

**మార్కాపురం ఆగస్టు 8 (జన సముద్రం న్యూస్)**
మార్కాపురం ప్రాంతంలో డా. షేక్ మహబూబ్ వలి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలోపేతమవుతోంది. గత రెండు మూడు నెలల్లో 200కు పైగా కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.
తాజాగా షేక్ అబ్దుల్ రహమాన్, దూదేకుల బాదుల్లా, పఠాన్ రసూల్ ఖాన్, షేక్ బాజీ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డా. షేక్ మహబూబ్ వలి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ రెహమాన్ డా. షేక్ మహబూబ్ వలిని శాలువాతో ఘనంగా సత్కరించారు.
ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుండటంతో డా. షేక్ మహబూబ్ వలికి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో మార్కాపురం ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ మహబూబ్ సుభాని, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# అమడుగురులో డోర్ టు డోర్ కార్యక్రమం .



**జనసముద్రం న్యూస్ అమడగూరు 08/08/2026**
మండల పరిధిలోని అమ్మడుగూరు గ్రామం పంచాయతీ లోని 224 225 బూత్ నెంబరు . భూతులలో శనివారం నాడు కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ పోగ్రామ్ ప్రారంభించడం జరిగినది అనంతరం గ్రామాలలో ఉన్న గ్రామస్తులుతో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు మరియు ఇతర సబ్సిడీ రుణాలు మీ కుటుంబాలకు చేరుతున్నాయా లేదా అని ప్రతి ఒక్క డోరుకు పోయి అడిగి తెలుసుకుని వారి సమస్యలను పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ డైరెక్టర్ నంజప్ప టిడిపి ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ సర్వేయర్ సురేంద్ర రఘువీరారెడ్డి రామకృష్ణ పి సుధాకర్ రెడ్డి రాజారెడ్డి నాగేంద్ర రెడ్డి విశ్వనాథ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రామాశీజులు అంజి వల్లిపి కిష్టప్ప ఇడగుట్ట రామప్ప వార్త రమణ నారాయణ స్టూడియో మూర్తి బి మూర్తి మారుతి డైమండ్ అంజి తదితర అమ్మడుగూరు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# చినకొండేపూడిలో విజయవంతంగా ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం





**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 08/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక చినకొండేపూడిలో శ్రీ రామకృష్ణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన మరియు ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. సంఘం చైర్‌పర్సన్ కాంద్రు శేఖర్ సౌజన్యంతో, పప్పుల సురేష్, యడవల్లి పద్మనాభం సహకారంతో చినకొండేపూడి, నాగంపల్లి, చీపురుపల్లి, పెదకొండేపూడి మరియు సీతానగరం మండల సహకార సంఘ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. వందకు పైగా ప్రజలు రాగా, ఆరోగ్య పరీక్షల అనంతరం 14 మంది నుంచి సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (కాకినాడ) కి అందజేశారు. రాజమండ్రి 'అగర్వాల్ కంటి హాస్పిటల్' సౌజన్యంతో 99 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్య అధికారులచే 63 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, వివిధ పిఎసిఎస్ నాయకులు, సహకార సంఘం సీఈవో పేరిచర్ల సుబ్బరాజు మరియు సిబ్బందికి 'కోపరేటివ్ బ్లడ్ డోనార్స్ ఌ వాలెంటీరీ అసోసియేషన్' ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

# కొయ్యూరులో విజయవంతమైన ఏజెన్సీ బంద్.




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 8**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలోని రాజేంద్రపాలెంలో శనివారం ఏజెన్సీ బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా జరిగింది. జేఏసీ, గిరిజన సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన ఈ బంద్‌కు వైఎస్సార్‌సీపీ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలు, గిరిజనుల హక్కుల పరిరక్షణ, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ చేపట్టిన బంద్‌లో భాగంగా రాజేంద్రపాలెంలోని పలు వ్యాపార సముదాయాలు, దుకాణాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. బంద్‌కు స్థానిక గిరిజనులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు మద్దతు తెలిపి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గొడ్డేటి మహేష్, పాటి చంద్రశేఖర్, నర్సి కృష్ణ బంద్‌లో ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.
కార్యక్రమంలో జేఏసీ కొయ్యూరు మండల అధ్యక్షుడు సురబోయిన అశోక్‌లాల్, గిరిజన సంఘం నాయకుడు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు పై అధికారులు ఉక్కుపాదం

**భారీగా మొహరించిన పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఇరిగేషన్, మెడికల్ సిబ్బంది తొలగించిన నివాసాలు చేపల చెరువులు**

**మొగల్తూరు ఆగష్టు జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**






ఉప్పుటేరు పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు తొలగించాలని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో ముత్యాలపల్లి, వారతిప్ప గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన దొంగ ఈశ్వరరావు అనే వ్యక్తి గొంతేరు డ్రెయిన్ ఆక్రమణలకు గురైంది. ఈ ఆక్రమణలు తొలగించి గొంతేరు డ్రెయిన్ ప్రక్షాళన చేయాలని ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టును ఆశ్రయించాడు. గత మూడు సంవత్సరాలుగా కోర్టులో వాదోపవాదనలు పరిశీలించిన హైకోర్టు ఇటీవల గొంతేరు డ్రెయిన్ అక్రమించుకుని నిర్మించుకున్న నివాసాలు, వ్యాపార సముదాయాలు, ఆక్వా చెరువులను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలతో సంబందిం త రెవెన్యూ, డ్రెయినేజీ శాఖల అధికారులు పోలీస్, ఫైర్ సిబ్బంది పర్యవేక్షణలో ఆక్రమణలు గుర్తించి మార్కింగ్ ఇచ్చారు. మార్కింగ్ ఇచ్చే సమయంలో గ్రామస్థులు, అధికారులకు మధ్య వాదోపవాదాలు జరగడంతో అధికారులు మరో సమయంలో ఆక్రమణలు తొలగించాల్సిందేనని తమకు సహకరించాలని వెనుతిరిగారు. శనివారం వేకువ జామునే ఆర్డీవో దాసిరాజు అధ్వర్యంలో డివిజన్లోని తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, డిఎస్పీ ఎం.సుధాకర్ నేతృత్వంలో సిఐలు, ఎస్ఐలు సుమారు 400 మంది పోలీస్ సిబ్బంది అగ్నిమాపకశాఖ, డ్రెయినేజీ, వైద్యశాఖ సిబ్బంది ఆక్రమణలకు గురైన ప్రాంతానికి చేరుకుని జేసీబీలతో ఆక్రమణలు తొలగించే పనులు చేపట్టారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నా అధికారులు సంయమనం పాటించి మరో ప్రాంతాల్లో నివాసితులకు స్థలాలు కేటాయించేందుకు హామీ ఇచ్చారు. ఈవిషయంపై ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనలతో ఈ ఆక్రమణల తొలగింపు చేపట్టామన్నారు. సుమారు 37 నుండి 40 ఎకరాలు ఆక్రమణల్లో నివాసాలు, వ్యాపార సముదాయాలు, ఆక్వా చెరువులు విస్తరించి ఉన్నాయి. చెరువులు తొలగించే ముందు సాగు చేసే రైతులకు సమాచారం అందడంతో చెరువుల్లో గల మత్య సంపదను హడావిడిగా పట్టుబడి పట్టుకున్నారు. చేపలు, రొయ్యలు పట్టుకునేందుకు కనీస సమయం లేకపోవడంతో అయినకాడికి అమ్ముకుని తీవ్రంగా నష్టపోయినట్టు రైతులు వాపోయారు.

# మెట్‌పల్లి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా జెట్టి లక్ష్మణ్ నియామకం

**మెట్‌పల్లి, జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**



మెట్‌పల్లి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా జెట్టి లక్ష్మణ్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్‌రావు గారికి జెట్టి లక్ష్మణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని జెట్టి లక్ష్మణ్ పేర్కొన్నారు.

# తెలంగాణలో ఆగస్టు 15 నుండి 2.50 లక్షల కొత్త పింఛన్లు ప్రారంభం కానున్నాయి

**జనసముద్రం తాడ్వాయి ప్రతినిధి దుబాసి సుధాకర్**



రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు -తాడ్వాయి మండలం లోని పెన్షన్లకు అర్హులైన ప్రతి ఒక్కరూ నేటి నుంచి ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరినా.......

తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి గారు....

వృద్ధాప్యంలో అండగా, కష్టకాలంలో చేయూతగా నిలిచే పింఛన్ కేవలం డబ్బు కాదు... ప్రభుత్వమిచ్చే పెద్ద మనసు భరోసా."

"జీవిత చరమాంకంలో ఆసరాగా, ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవాన్ని పంచే సంక్షేమ కానుక ఈ కొత్త పింఛన్."

అర్హతలివే........!

కొత్త పెన్షన్లకు నేటినుంచి ప్రభుత్వం దరఖాస్తులు తీసుకోనుంది.....

వితంతువులు భర్త డెత్ సర్టిఫికెట్ సమర్పించాలి....

భర్తతో విడిపోయిన, విడాకులు పొందిన వారు కనీసం ఏడాదిగా విడిగా ఉంటున్నట్లు తహశీల్దార్ విచారణ నివేదిక ఇవ్వాలి...

వివాహం కాని మహిళలకు 30-35ఏళ్లు ఉండాలి.....

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లో 40%పైగా వైకల్యం ఉండాలి.....

50ఏళ్లు పైబడిన చేనేత, గీత కార్మికులు సొసైటీ సభ్యత్వం, సంబంధిత సర్టిఫికెట్లు వీఅఓ కార్యాలయంలో ఇవ్వాలనీ తాడ్వాయి మండల ప్రజలను కోరిన..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.

# మర్రిపాలెంలో గిరిజనుడి గుండె గర్జించింది.

**జీవో--3 పునరుద్ధరణ, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ కోసం 'మన్యం బంద్'**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 8**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం చెక్‌పోస్ట్ వద్ద శనివారం ఆదివాసి ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన్యం బంద్'కు గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గిరిజన హక్కులు, రాజ్యాంగ చట్టాల పరిరక్షణ కోసం మర్రిపాలెం జంక్షన్‌లో నిరసన చేపట్టి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బంద్‌కు వ్యాపారులు, కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారని నిర్వాహకులు పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలను సమర్థంగా అమలు చేయాలని, ఆదివాసీల హక్కులను కాపాడాలని నిరసనకారులు నినాదాలు చేశారు. రద్దైన జీవో నెం.3 స్థానంలో గిరిజనులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్లకు చట్టబద్ధమైన ఉత్తర్వులు తీసుకురావాలని, ఏజెన్సీ ప్రాంత యువతకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన భూముల పరిరక్షణకు 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్‌తో పాటు పీసా, ఎఫ్‌ఆర్‌ఏ చట్టాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ కొయ్యూరు మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు బంద్‌కు మద్దతుగా నిలిచారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూల ప్రకటన చేయాలని నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమలో నీలాపు సూరిబాబు, పొట్టిక పోతురాజు, వార నూకరాజు (పండు), పెట్ల గాంధీ, దేపూరి రాజుబాబు, దుంపా రాజుబాబు, రమణబాబు, చిలుకుబాబు, ఉల్లి రాంమూర్తి, పంద్ర దావీదు, వెంకట కృష్ణారావు, కృష్ణబాబు, బాలరాజు బాబురావు, రాజేష్, బుజ్జిబాబు తదితరులు.

# సాగరకు స్వల్పంగా పెరిగిన ఇన్ఫ్లో

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 08**

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగువనున్న జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీ శైలానికి శనివారం స్పీల్ వేద్వారా1, 93, 480 క్యూసెక్కులు, పవ ర్ హౌస్ జనరేషన్ ద్వారా 27, 517 క్యూసెక్కులు మొత్తంగా 2,15,782 వచ్చి చేరుతుంది

కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885.00 అడుగులు కాగా సామర్థ్యం 215.0 టిఎంసీలు అయితే శనివారం సాయంత్రానికి శ్రీశైలం నీటిమట్టం 877.10 అడుగులకు చేరుకుంది. ఇది 173.87 టీఎంసీలకు సమానం. అలాగే నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం. 590 అడుగులు కాగా 312.04 టీఎంసీలకు సమానం. ప్రస్తుతం నీటిమట్టం 516.20 అడుగులకు చేరుకుంది. ఇది 142.43 టీఎంసీలకు సమానం కాగా శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ కు 50,317 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుంది. ఇలాగే కొనసాగితే సోమ మంగళవారాల్లో శ్రీశైలం క్రస్ట్ గేట్లు ఓపెన్ చేసే అవకాశం మెండుగా ఉంది.

# ఎమ్మెల్యే నాయకర్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ

**నరసాపురం ఆగస్టు 8 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





నరసాపురం మండలం పసలదీవి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు హస్తకళా కార్మికులకు గతంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షల్లో కళ్లజోళ్లు అవసరమని గుర్తించిన లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఉచిత కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, నరసాపురం నియోజకవర్గంలోని హస్తకళా మహిళా కార్మికులు లేసు అల్లికల ద్వారా తమ కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా విశేషమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. అలాంటి మహిళా కార్మికుల సంక్షేమం కోసం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. హస్తకళా కార్మికుల కంటి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కళ్లజోళ్లు అవసరమైన వారికి ఉచితంగా అందించడం ఆయన ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు పాల్గొన్నారు.

# యర్రబాలెం లో కురిసిన వర్షం



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగష్టు 8;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో వరుణుడు కరుణించటంతో శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మీదట వ్యవసాయ పనులకు సమాయత్తం కావచ్చని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మడుగూరులో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై డోర్ టు డోర్ కార్యక్రమం

**జన సముద్రం న్యూస్, ఆగస్టు 9:**



అమ్మడుగూరులో డోర్ టు డోర్ కార్యక్రమశీ . మండల పరిధిలోని అమ్మడుగూరు గ్రామం పంచాయతీ లోని 224 225 బూత్ నెంబరు . భూ తులలో శనివారం నాడు కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రోగ్రామ్ ప్రారంభించడం జరిగినది అనంతరం గ్రామాలలో ఉన్న గ్రామస్తులుతో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు మరియు ఇతర సబ్సిడీ రుణాలు మీ కుటుంబాలకు చేరుతున్నాయా లేదా అని ప్రతి ఒక్క డోరుకు పోయి అడిగి తెలుసుకుని వారి సమస్యలను పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ డైరెక్టర్ నంజప్ప టిడిపి ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ సర్వేయర్ సురేంద్ర రఘువీరారెడ్డి రామకృష్ణ పి సుధాకర్ రెడ్డి రాజారెడ్డి నాగేంద్ర రెడ్డి విశ్వనాథ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రామాశీజులు అంజి వల్లిపి కిష్టప్ప ఇడగుట్ట రామప్ప వార్త రమణ నారాయణ స్టూడియో మూర్తి బి మూర్తి మారుతి డైమండ్ అంజి తదితర అమ్మడుగూరు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రఘుదేవపురంలో "యువ భారతం"

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 08/ జనసముద్రం న్యూస్ :**



స్థానిక రఘుదేవపురం గ్రామంలోని సాయి బాబా కళ్యాణమండపం నందు శనివారం యువ భారతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విభాగ్ కార్యవహ వీరభద్ర రాజు పాల్గొన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంక సంఘ్ శతజయంతి వేడుకల్లో భాగంగా 40 సంవత్సరాలు లోపు కలిగిన వ్యక్తులను కలుపుకుంటూ సమాజం, మన నాగరికత, జీవనశైలి అనే పలు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన అమలుపై మర్రిపాడు గ్రామాల్లో మిశ్రమ స్పందన...???

**ప్రజల అసలు సమస్యలే స్థానిక ఎన్నికలకు కీలకం..!**

**గ్రామ ప్రజల అనుభవాలే స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం.....???**




మర్రిపాడు. ఆగస్టు 8 (సదా మీకోసం)

మర్రిపాడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు ఎన్నికల వాతావరణం క్రమంగా వేడెక్కుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పథకాల అమలు,మర్రిపాడులో ప్రజలకు అందుతున్న అధికార పార్టీ పాలన విధానం ప్రధాన చర్చనీయంశంగా మారుతోంది. ప్రభుత్వాలు మారినా ప్రజల ప్రధాన సమస్యలు మాత్రం

అలాగే ఉంటున్నాయని సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరలేదని మండల ప్రజలు అక్షేపిస్తున్నట్లు బహిరంగ రహస్యంగా ప్రజలు తలపోసుకుంటున్నారు.క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పనితీరుపై ప్రజల అవసరాలు పట్టించు కొనే అధికార పార్టీ నాయకులు కరువయ్యారని మర్రిపాడు మండల పరిధిలోని గ్రామాల్లో చర్చకు వస్తున్నాయి.ప్రజలు రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే అంశాలపైనే ఓటర్ల నిర్ణయం ఆధారపడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పథకాలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తమకు ఉపయోగపడుతున్నాయని కొంతమంది లబ్ధిదారులు చెబుతుండగా,మరికొందరు అర్హత ఉన్నప్పటికీ తమకు ప్రయోజనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా సామాజిక పింఛన్లు సైతం అందక పేదరికంలో ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర బలహీన వర్గాల వారికి ప్రభుత్వాలు ఆర్థిక భద్రత కల్పించడానికి సామాజిక పింఛన్లు అందక 60ఏండ్లు దాటినవృద్ధులు అర్హత కలిగిన లబ్ధిదారులు ఆవేదనతో ఎదురు చూస్తున్నారు.తల్లికి వందనం పథకంలో ప్రతి పిల్లవాడికి పదమూడు వేల రూపాయలు వస్తుంది అనేది పేపర్లకే సరిపోలుతుందని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సగానికి పైగా పదివేల లోపే తల్లికి వందనం అందిందని విద్యార్థుల తల్లులు నిరాశతో నిట్టూర్పులు విడుస్తున్నారు అర్హుల గుర్తింపు, దరఖాస్తుల పరిశీలన, స్థానిక స్థాయిలో అధికారుల స్పందన వంటిఅంశాలు ప్రజల సంతృప్తిని ప్రభావితం చేస్తున్నాయనేది విశ్లేషకుల అభిప్రాయం. మండల పరిధిలో రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి ప్రాథమికసమస్యలను పరిష్కరించడంలో స్థానిక పాలన కీలకమని, ఎన్నికల్లో ఇవే అంశాలు ప్రధానంగా మారుతాయని మర్రిపాడు మండల పరిధిలో, స్థానిక కేంద్రం లో ఇవి అందడంలో వెనుక పడినట్లు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కనీసం మండల పరిధిలో సరిహద్దు ప్రాంతాల్లో ఉండే గ్రామాల్లో ఆర్టీసి బస్సులు ఆపలేదన్న ప్రయాణికుల గోడు నాయకులు పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ ప్రాధాన్యం ఇస్తూ పథకాలనుఅమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, గతంతోపోలిస్తే పరిపాలనలో పారదర్శకత పెరిగిందని అధికార వర్గాలు వివరిస్తున్నాయి.స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలని .ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని నారా లోకేశ్ స్పష్టం చేశారు.ప్రతి ఇంటి వద్దా కనీసం 3 నిమిషాలైనా ఉండి వివరించాలంటూ మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

# హాయ్ చెప్పడానికి నయన్ సిద్ధం



'హాయ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది నటి నయనతార. ఆమె.. కవిన్ కలిసి నటించిన ఈ సినిమాని విష్ణు తెరకెక్కించారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. కె భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు విష్ణు మాట్లాడుతూ.. "ఇదొక మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, హాస్యం మేళవింపుగా ఉంటుంది. కచ్చితంగా కుటుంబ సమేతంగా కలిసి ఆస్వాదించే చిత్రమిది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి జెన్ మార్టిన్ సంగీతమందించగా.. రాజేశ్ శుక్లా ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.




# డబ్బు సౌకర్యాన్నివ్వాలి... అహంకారాన్ని కాదు!

"గెలిచేదాకా ఆగకూడదు. గెలిచిన తర్వాత ఆ గెలుపు గురించి ఎక్కువగా మాట్లాడకూడదు" అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి వస్తున్న కొత్త చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి తెరకెక్కించిన ఈ సినిమాని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. మమితా బైజు కథానాయిక. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్‌గా సూర్య పాత్రని పరిచయం చేస్తూ ట్రైలర్‌ని ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తించింది. 40ఏళ్ల వయసు దాటినా కలలను వదలకుండా ముందుకెళ్లే తనకి.. కొడుకుకి ఉన్న ఆరోగ్య సమస్య ఓ సవాల్‌గా మారుతుంది. ఆ బాబు ఆపరేషన్‌కి అవసరమైన అవయవదాతను వెతుకుతుండగా మ్యాడీ అనే యువతి పరిచయమవడం.. ఆమె రాకతో ఆ తండ్రీకొడుకుల జీవితాలు కొత్త మలుపు తిరగడం.. తనకంటే వయసులో 20ఏళ్లు పెద్దవాడైన కథానాయకుడితో ప్రేమలో పడటం.. ఈ ప్రయాణాన్ని ట్రైలర్‌లో ఆకట్టుకునేలా చూపించారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ప్రేమ, హాస్యం, భావోద్వేగాల మేళవింపుగా ఈ సినిమాని ముస్తాబు చేసినట్లు అర్థమవుతోంది. "మన డబ్బు, స్టేటస్.. అన్నీ మనకు సౌకర్యం ఇవ్వాలి. అహంకారం కాకూడదు", "మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదండి. ఒక గొడవ తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక" అంటూ ట్రైలర్‌లో వినిపించిన డైలాగ్స్ ఆకర్షణగా నిలిచాయి.

# 'ఎపిక్' విడుదల తేదీ వచ్చేసింది.. 'రణబాలి'తో పోటీ!



హీరో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'ఎపిక్' . ఈ మూవీ థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సోషల్ మీడియాలో సినిమా పోస్టర్ షేర్ చేస్తూ పోస్ట్ పెట్టారు. "చిన్న చిన్న మూమెంట్స్‌తోనే అద్భుతమైన ప్రయాణం మొదలవుతుంది. ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 11న థియేటర్లలోకి 'ఎపిక్" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమా ఆదిత్య హాసన్ పాపులర్ వెబ్ సిరీస్ '90ం - ఎ మిడిల్ క్లాస్ బయోపిక్'కి స్పిన్-ఆఫ్‌గా తెరకెక్కింది. శివాజీ, వాసుకి.. ఆనంద్ దేవరకొండ తల్లిదండ్రులుగా వెబ్ సిరీస్‌లో చేసిన పాత్రలనే పోషిస్తున్నారు. ప్రస్తుతం 'ఎపిక్' విడుదల తేదీ ఆనంద్ సోదరుడు విజయ్ దేవరకొండ 'రణబాలి'తో ఢీకొంటోంది. దీంతో దేవరకొండ సోదరుల సినిమాలు ఒకే రోజు బాక్సాఫీస్ వద్ద పోటీపడే అవకాశం ఉంది. 'రణబాలి' హీరోయిన్ రష్మిక మందన్నా 'మైసా' షూటింగ్‌లో గాయపడిన విషయం తెలిసిందే. ఆమె 6 వారాలు విశ్రాంతి తీసుకోవాల్సి ఉండడంతో 'రణబాలి' రిలీజ్ వాయిదా పడే అవకాశం ఉందనే ఊహాగానాలు వస్తున్నాయి. కానీ, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. 2024లో 'గం గం గణేశా' తర్వాత ఆనంద్ దేవరకొండ నటించిన సినిమా ఇదే. 'బేబీ' తర్వాత వైష్ణవి చైతన్య నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, దీంతో ఆమె మళ్లీ స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. 'బేబీ' తర్వాత ఈ మూవీతో వీరిద్దరి జోడీ తెరపై మళ్లీ అలరించనుంది.

# మా నమ్మకాన్ని నిజం చేశాడు... కొరియన్ కనకరాజు





"అందరూ నవ్వుకోవాలనే లక్ష్యంతో... హాస్యంపైనే దృష్టిపెడుతూ 'కొరియన్ కనకరాజు' చేశాం. ప్రతి సన్నివేశాన్నీ ప్రేక్షకులు ఆస్వాదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు వరుణ్‌తేజ్. ఆయన కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కొరియన్ కనకరాజు'. రితికానాయక్ కథానాయిక. యు.వి.క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. గురువారం సాయంత్రం ప్రత్యేక ప్రదర్శనలతోనే ఈ సినిమా సందడి మొదలైంది. ప్రేక్షకుల స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "ఓ మంచి సినిమా చేశామనే నమ్మకం నాకు మొదట్నుంచీ ఉంది. ఎడిటింగ్ దశలోనే ఈ సినిమాని చూసిన నిర్మాత శిరీష్ 'మీరొక మంచి సినిమాతో వస్తున్నారు' అని మాకు మరింత నమ్మకాన్నిచ్చారు. మా అందరి నమ్మకాల్ని నిజం చేసిందీ చిత్రం. ఈ విజయం నాకెంతో ప్రత్యేకం. గొప్ప నటుల్నే అనుకరిస్తుంటాం. ఇందులో కూడా చాలామందిని అనుకరిస్తూ చేసిన సన్నివేశాలు ఉన్నాయి. గతంలోనూ ఇలాంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో ఉన్నాయి. ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశంతో మేం ఆ సన్నివేశాల్ని చేయలేదు" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మాకు కావల్సిన విజయం ఈ సినిమాతో దక్కింది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'ఎక్స్‌ప్రెస్ రాజా' తర్వాత ప్రేక్షకులు ఆ స్థాయిలో నవ్వుతూ సినిమాని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు. "చాలా రోజుల తర్వాత మాకు ఓ పెద్ద విజయం దక్కింది. 'గమ్యం' తర్వాత థియేటర్ల దగ్గర మళ్లీ హౌస్‌ఫుల్ బోర్డులు చూసిన ఆనందం నిర్మాతలుగా మాకెంతో ప్రత్యేకం" అన్నారు నిర్మాతల్లో ఒకరైన రాజీవ్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో కథానాయిక రితికా నాయక్, నిర్మాత శిరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రియాంక రహస్య మిషన్

భాషతో సంబంధం లేకుండా చిత్రాల్ని ఎంచుకుంటూ, అవకాశం వచ్చినప్పుడల్లా అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు హాజరవుతూ తీరిక లేకుండా గడుపుతోంది అందాల తార ప్రియాంక చోప్రా. ఈ మధ్యే 'ది బ్లఫ్' అనే యాక్షన్ చిత్రంతో అలరించిన ఆమె.. ఇప్పుడు ఓ సైన్స్ ఫిక్షన్ కథతో తెరపైకి రాబోతుంది. ప్రియాంక, హాలీవుడ్ నటుడు రస్సెల్ క్రో ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బ్లూఫైట్'. 'స్ట్రేంజర్ థింగ్స్' ఫేమ్ నిమ్రోడ్ అంటాల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. ఉనికిలో లేని ఓ విమానాన్ని తిరిగి తీసుకురావడానికి చేపట్టిన ఒక రహస్య మిషన్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని, ఈ ఏడాది ఆఖర్లో చిత్రీకరణను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రియాంక.. మహేశ్ బాబుతో కలిసి 'వారణాసి' షూటింగ్‌లో ఉంది.

# రామాయణ.. రిలీజ్‌లో కొత్త ట్విస్ట్




రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' . ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. "నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి (నవంబర్ 8) రోజే విడుదల చేస్తాం" అని చెప్పారు

# మూడు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తా





**- నెలలోపు మంచినీళ్ళు, విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తాం**
**- కొమరాడ, అనాకోడేరు, ఈలంపూడి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అంజిబాబుకు విన్నవించుకున్న గ్రామస్తులు**

భీమవరం ఆగష్టు 08 జనసముద్రం ప్రతినిధి

భీమవరం మండలంలోని కొమరాడ అనాకోడేరు, ఈలంపూడి గ్రామాల్లోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శనివారం మూడు గ్రామాలకు చెందిన గ్రామస్తులు ఎమ్మెల్యే అంజిబాబును కలిసి పలు సమస్యలను వివరించారు. విద్యుత్, మంచినీళ్ళు, రోడ్ల సదుపాయాలను కల్పించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ మూడు గ్రామాల సమస్యలను నెలరోజుల్లోగా పరిష్కరిస్తామని, సీసీ రోడ్లు,మంచినీళ్ళు, ట్రాన్స్ ఫార్మర్లు వేసి విద్యుత్ సౌకర్యాన్ని అందిస్తామన్నారు. గ్రామస్తులు, నీటి సంఘం ప్రెసిడెంట్ గంజాల స్వామి నాయుడు, పల్లలరాజు, రావిరాజు, యర్రంశెట్టి కృష్ణ, రాట్నాల రాజ, యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, రాట్నాల సత్యనారాయణ, యర్రంశెట్టి లక్ష్మణ్, ఈలంపూడి త్రినాథ్ రాజు, గొల్ల వెంకట సుబ్బయ్య, మోకా శ్రీనివాస్, పలపర్తి శ్రీను, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, గొంతి గణపతి రావు, సుంకర పద్మజి, యర్రంశెట్టి కృష్ణ , మూడు గ్రామాల పెద్దలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కుట్రలెన్ని పన్నినా రైతులను కాపాడుకుంటాం..!





**- కారంపూడి మిర్చి రైతులకు న్యాయం చేస్తాం..!**
**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 8;

కుట్రలెన్ని పన్నినా కర్షకులను కాపాడుకుంటామని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. కారంపూడి మండలం, గాదెవారిపల్లి, పెదకొదమగండ్ల, చినకొదమగండ్ల, భట్రువారిపల్లి, ఇనుపరాజుపల్లి, కాచవరం తదితర గ్రామాల్లోని మిర్చి రైతుల వద్ద నుంచి మిర్చి కొనుగోలు చేసి, రూ.1 కోటి 70 లక్షలకు పైగా ఎగనామం పెట్టిన చల్లా అయ్యప్ప బాధితులు శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డిని కలిశారు. దాదాపు 53 మంది రైతులు తమ గోడును ఎమ్మెల్యే జూలకంటికి విన్నవించుకున్నారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని కలిసి తమ బాధ చెప్పుకున్నమని, దీనిపై మీరు కూడా స్పందించి, తగు న్యాయం చేయమని రైతు సోదర్లు ఆయనకు వివరించారు. రైతుల పక్షాన కారంపూడి ఎస్సై వాసు నిలబడి, మిర్చి వ్యాపారి చల్లా అయ్యప్ప నుంచి డబ్బులు ఇప్పించే క్రమంలో ఆయన భార్య చల్లా లక్ష్మీ బట్టలపై పురుగు మందు పోసుకుని నాటకం ఆడిందని ఎమ్మెల్యేకు చెప్పారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన మిర్చిని గుంటూరు మిర్చి యార్డు నందు విక్రయించి, మే 5 నుంచి ఆ నెలాఖరు వరకు దాదాపు రూ. 1 కోటి 40 లక్షలు తీసుకొచ్చారని, కేవలం రైతులకు ఎగ్గాటే నేపంతోనే నాటాకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. వ్యాపారి ఇంట్లోనే లెక్కలు చూస్తున్న క్రమంలోనే చల్లా లక్ష్మీ హైడ్రామాకు తెరతీసి, ఎస్సై వాసు హింసిస్తున్నాడని చెప్పి.., పురుగులు మందు తాగినట్లు నటించి, పిడుగురాళ్ల హాస్పటల్ చేరిందని, అక్కడ నుంచి మరోకొత్త నాటకానికి తెరతీశారని చెప్పారు. ఎస్సై వాసు రైతుల పక్షాన నిలబడి న్యాయం చేసేందుకు చివరి వరకు నిలబడ్డారని చెప్పుకొచ్చారు. వ్యాపారి వద్ద డబ్బులు ఉన్నాయని, మాకు ఎగ్గొట్టడానికి ఇవన్నీ చేస్తున్నాడని ఎమ్మెల్యే కు ఫిర్యాదు పంట అమ్మిన డబ్బులు తిరిగి రాక చాలా నష్టపోయామని, ముందు కౌలు కట్టి పొలాలు తీసుకోవాలన్నా తమ డబ్బుల్లేక పొలాలు కౌలుకు కూడా ఇవ్వడం లేదని, కనీసం పిల్లల చదువులకు సైతం డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు. రైతుల గోడు విన్న జూలకంటి స్పందిస్తూ ..రైతుల సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలానే చల్లా అయ్యప్పకు సహకరిస్తున్న వారిపైన కూడా చర్యలు ఉంటాయని చెప్పారు. ధైర్యంగా ఉండాలని, మీకు ఏ కష్టమొచ్చిన మీ పక్షాన నిలబడతానని రైతులకు మనోధైర్యాన్ని అందించారు.దళారులకు రాజకీయం మద్దతు పలకడం కారణంగానే ఇలా జరిగిందని, రైతు పక్షాన కచ్చితంగా నిలబడతామని భరోసా ఇచ్చారు.

# టిఎన్ నగర్ కొండమూడు నందు ఆయుర్వేద ఆరోగ్య


రాజుపాలెం జన సముద్రం నాయక్

మండలం టి ఎన్ నగర్ కొండమూడు నందు పైఅధికారుల శ్రీ రోనంకి గోపాలకృష్ణ ఆయుష్ డైరెక్టర్ గారి శ్రీ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి సీజన్ మారింది వర్షాలు కురుస్తున్నాయి కావున నీటిని కాచి వడబోసి త్రాగవలెను మరియు మురికి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈగలు దోమలు అభివృద్ధి చెందుతాయి కావున దోమతెరలు వాడుకోవాలని దోమ కాటు వలన వచ్చే వ్యాధులు మలేరియా ఫైలేరియా చికెన్ గనియా మెదడువాపు మొదలగు వ్యాధులు వస్తాయని వాటి



నివారణ గురించి తెలియపరచి వైద్య పరీక్షలు నిర్వహించి సీజన్లో వచ్చే వ్యాధులకు వాత వ్యాధులకు దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు స్త్రీల వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పార్వతి ఈశ్వరమ్మ నాగమణి గోవిందమ్మ మరియమ్మ మొదలగు వారు ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు ని ఢీ కొట్టిన కారంపూడి కి చెందిన కోళ్ల ఫారం బండి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, ఆగష్టు 8;

పిడుగురాళ్ల నుండి కారంపూడి కి ప్రయాణీకులతో వస్తున్న పిడుగురాళ్ల డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు ను కారంపూడి కి చెందిన కోళ్ళ ఫారం మ్యాక్సీ పిడుగురాళ్ల-కారంపూడి మార్గ మధ్యలో ముందు వైపున కుడి వైపున ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మ్యాక్సీ డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి. బస్ ముందు భాగం దెబ్బతిన్నది. ఎవ్వరికీ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఈ ప్రమాదం లో మ్యాక్సీ ముందు భాగం దెబ్బతిన్నది.

# శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, ఆగష్టు 8;

కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద గత రెండు సంవత్సరముల నుండి ప్రతి శనివారం దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణలో ఈరోజు దాతలుగా 150 మందికి కొర్రపాటి సీతారాం ప్రసాద్ ధర్మపత్ని రమాదేవి మరియు కుటుంబ సభ్యులు, మరో 150 మందికి బండ్ల వెంకట గురువులు ధర్మపత్ని భూలక్ష్మి కుమారులు వంశీ మోహన్, నిఖిల్ సందీప్ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు విద్యాసంస్థ అధినేత కొర్రపాటి ప్రసాద్, రియల్ ఎస్టేట్ సంస్థ బండ్ల గురువులు ఇరువురు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం మనిషి ఆకలి తీర్చటం గొప్ప సంకల్పమని ఇటువంటి కార్యక్రమాలకు దాతలుగా ముందుకు వచ్చి ఆకలి తీర్చటం నారాయణ సేవా కార్యక్రమం ముందుకు నడిపించాలని కొనియాడారు. ఈ నారాయణ సేవా అన్నదాన కార్యక్రమం లో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, వుటుకూరి వాణి, సూరే ధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, బచ్చు నాగమణి, సముద్రాల పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రన్న బీమాతో కుటుంబానికి కొండత అండ.

**- లబ్ధిదారుకు 5 లక్షల పరిహారం**
**- యనమల మదన్ మోహన్**

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 8

లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నుతుల గ్రామం కస్తూరిరాజుగారి పల్లి ఎత్తుపు వాండ్ల పల్లిలో ఎత్తువు రాజారెడ్డి కుమారుడు సమరసింహారెడ్డి 26.5.26 వ తేదీన ప్రమాదవశాత్తు మరణించాడు.

అనుకోని ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా పథకం ఆర్థిక భరోసాగా నిలిచింది. చంద్రన్న బీమా పథకం కింద రూ. 5 లక్షల బీమా పరిహారాన్ని రాష్ట్ర యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పరిహారం చెక్కును అందించారు. యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ

కార్మికులు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనుకోని ప్రమాదాలు ఎదురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందులోని భాగంగా





చంద్రన్న బీమా కూడా కార్యకర్తల కుటుంబాలకు మేలు చేస్తుందని తెలిపారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన సమయంలో బీమా పరిహారం అందడం వల్ల పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, ఇతర ఆర్థిక బాధ్యతలకు కొంతమేర తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

బీమా పథకానికి అర్హత కలిగిన కుటుంబాలకు నిబంధనల మేరకు పరిహారం అందేలా అవసరమైన పత్రాలను సమర్పించి, ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేయాలని సూచించారు.

రూ.5లక్షల పరిహారం అందుకోవడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబుకు, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. కుటుంబాన్ని ఆదుకునే వ్యక్తిని కోల్పోయిన సమయంలో ఈ మొత్తం తమకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం కుటుంబానికి ధైర్యాన్నిచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో యనమల మదన్ మోహన్ తో పాటు లక్కిరెడ్డిపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ శంకరపు జయరాం, సిద్దిక వెంకటరామిరెడ్డి, నాగళ్ళ దేవానంద్ రెడ్డి, రాములు, ఎత్తపు అశోక్ రెడ్డి జనార్దన్ రెడ్డి, జి వెంకటరామరాజు,కొత్తపల్లి యోగాంజనేయులు, కావలి ఆంజనేయులు, జి. రామాంజనేయరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నగల శ్రీధర్, డీలర్ సుబ్బయ్య,డీలర్ కృష్ణయ్య, భాస్కర్, శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో అమరావతి ఛాంపియన్ టోర్నమెంట్స్ రాష్ట్రస్థాయి ఎంపికలు

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 08

విజయపురి సౌత్ : అమరావతి ఛాంపియన్ టోర్నమెంట్స్‌లో భాగంగా నరసరావుపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎంపికల్లో ఏపీఆర్‌జేసీ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ క్రీడాంశాల్లో ప్రథమ స్థానాలు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించారు.

షాట్‌పుట్, హైజంప్, 100 మీటర్ల పరుగు, ఆర్చరీ, యోగా, వెయిట్‌లిఫ్టింగ్ విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్-17, అండర్-23 విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం.

రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించిన వారు

1. డి. ముత్తరాజావలి షాట్‌పుట్, అండర్-17
2. ఎస్.కె. అబూబక్కర్ సిద్ధిక్ హైజంప్, అండర్-17
3. సి . నిఖిల్ విశాల్ 100 మీటర్ల పరుగు, అండర్-17
4. బి. మల్లికార్జున ఆర్చరీ, అండర్-23
5. ఆర్. షాలేం రాజు షాట్‌పుట్, అండర్-23



6. ఎం. సుభాష్ చంద్ర యోగా, అండర్-17
7. పి. మెస్సీ పాల్ వెయిట్‌లిఫ్టింగ్, అండర్-17
8. డి. రాహుల్ గాంధీ వెయిట్‌లిఫ్టింగ్, అండర్-23

విద్యార్థుల విజయంపై ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపాల్ హేమనాభర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా క్రమశిక్షణతో, పట్టుదలతో పోటీపడి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన క్రీడా ఉపాధ్యాయుడు రషీద్ ను , అధ్యాపకులు, సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులలో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఫోటో క్యాప్షన్:

నరసరావుపేటలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్ టోర్నమెంట్స్ జిల్లా స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించిన ఏపీఆర్‌జేసీ విద్యార్థులతో ప్రిన్సిపాల్ హేమనాభర రెడ్డి, సరోజిని, లింగేశ్వర రావు, సతీష్, రషీద్ మరియు గెలుపొందిన విద్యార్థులు

# ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

తూర్పుగోదావరి/ సీతానగరం/
ఆగస్టు 08/ జనసముద్రం న్యూస్ :

స్థానిక రాజుగారి కళ్యాణమండపం నందు శనివారం ది సీతానగరం ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులుగా పందు వెంకట రమణ (సాయి), సెక్రటరీగా ఆకాశపు భవాని శంకర్, ట్రెజరర్ గా యలమాటి జయరామ్, గౌరవ అధ్యక్షులుగా మద్దాల యేసుపాదం, మద్దాల కొండలరావు, ముత్తిన ప్రసాద్, కోసూరి కృష్ణ, సుంకర పోసియ్య, కడిమి శ్రీనివాసు, చిర్ల వెంకటేశ్వరరావు, వేముల ఆంజనేయులు, వీరవల్లి అంబేద్కర్, సూరాల రమేష్, కోమటి సత్యనారాయణ, రేఖ చిన్ని, ఉపాధ్యక్షులుగా



రావూరి ప్రసాద్, సహకార్యదర్శిగా సాపశెట్టి శ్రీనివాసు, పి.ఆర్.ఓ గా యలమాటి కృష్ణ ఫణీంద్ర, కార్యవర్గ సభ్యులుగా పొడుగు సూర్య చంద్రం, షేక్ నభీ, ఏలేటి జగదీష్, ఇందిగిమిల్లి శ్రీనివాసరావు, మద్దాల కిషోర్, నీలి రామకృష్ణ, మందపల్లి కృష్ణ నియమితులు అయినట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్ని, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.


# మృతుడి కుటుంబానికి మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 8;

మాచర్ల పట్టణంలోని 6వ వార్డుకు చెందిన నోముల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న మండవ చారిటబుల్ ట్రస్ట్ మండవ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ట్రస్ట్ ఛైర్మన్ మండవ రవి ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు మృతుడి కుటుంబానికి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అశోక్, లక్ష్మీనారాయణ, సాంబ, గద్దె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 16న జరుగనున్న వెస్టీజ్ కంపెనీ సెమినార్




ఎంఎస్ఆర్ సార్, ముఖ్య అతిథిగా హాజరుకానున్న ది గ్రేట్ వెస్టీజ్ మార్కెటింగ్ దిగ్గజం.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 8;**

మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల సీతారాముల కళ్యాణ మండపం నందు ఎంఎస్ఆర్ సార్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన అంతర్జాతీయ వెస్టీజ్ (డైరెక్ట్ సెల్లింగ్) మార్కెటింగ్ కంపెనీ సెమినార్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వెస్టీజ్ మార్కెటింగ్ దిగ్గజం ఎంఎస్ఆర్ సార్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయన తన అమూల్యమైన ప్రసంగం ద్వారా ఈ వెస్టీజ్ మార్కెటింగ్ రంగంలో ఎలా రాణించాలో తన అనుభవాల ద్వారా చాలా విషయాలను వివరించనున్నారని ధర్మవరపు సుబ్రహ్మణ్యం సార్, శివ సార్, ఉన్నం వెంకటేశ్వర్లు సార్, పచ్చిపాల నాగయ్య సార్ తెలియజేశారు. కావున ఆసక్తి ఉండి కంపెనీ లో కొత్తగా జాయిన్ కావాలని అనుకునేవారు, మార్కెటింగ్ మెంబెర్స్ హాజరుకాగలరని తెలిపారు.

# బిజెపి మండలం కార్యవర్గ సమావేశం





**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 08/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక ములకల్లంక గ్రామంలో శనివారం బిజెపి మండలం అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పోలిన పూర్ణ రామచంద్రరావు గృహము నందు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి సీనియర్ నాయకులు ఎపిఆర్ చౌదరి, మండలం ఇంచార్జ్ అడబాల గణపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపిఆర్ చౌదరి మాట్లాడుతూ సంస్థ గతంగా ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి వ్యవహారించవలిసిన పలు అంశాలపై దిశ నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మట్టాడి వెంకటరమణ, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడపాటి జయరామ్, మండల జనరల్ సెక్రటరీలు ఎల్ లక్ష్మణరావు, జి శ్రీనివాస్, పోలిన ప్రకాష్, సాంబేలపు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనకు నిదర్శనం అభివృద్ధి : జక్కం శ్రీమన్నారాయణ



**నరసాపురం జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమం డోర్ టు డోర్ కార్యక్రమం శనివారం నరసాపురం 11వ వార్డు 27వ బూత్ నందు జరిగినది ఈ కార్యక్రమానికి నరసాపురం ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ విచ్చేసి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు అలాగే చేనేత కార్మికుల సమస్యలు విని వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని తప్పక న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్ శృంగార కవి యూనిట్ ఇంచార్జ్ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ అంతర్వేది సూర్యచంద్రరావు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవా రంగంలో వాసవి క్లబ్ ముందంజ


**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 8;**




సేవా రంగంలో వాసవి క్లబ్ ముందంజలో ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 2004 ఏ డిస్టిక్ అసిస్టెంట్ గవర్నర్ మేడం నాగేశ్వరరావు అన్నారు. స్థానిక అన్నపూర్ణ టవర్స్ లో శనివారం జరిగిన జోనల్ సోషల్ మీడియా మీట్ లో నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జోన్ పరిధిలో ఐదు క్లబ్ లు ఉన్నాయని, వాటి అధ్యక్ష కార్యదర్శులు సేవా కార్యక్రమాల్లో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిరుపేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, పేద వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని పేర్కొన్నారు. క్లబ్ సభ్యుడిగా ఉండి అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం గా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి సంపాదనలో కొంత భాగం దానధర్మాలకు సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ ప్రొఫెసర్ భవనారి సత్యనారాయణ, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు భవనాశి వెంకటేశ్వర్లు, క్లబ్ రీజినల్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, మాచర్ల, గురజాల, దాచేపల్లి, మాడుగుల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆషాఢం సారేతో అమ్మవార్లకు భక్తుల ప్రత్యేక పూజలు

## ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం





**గంగనాపల్లి జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

గంగనపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ, పాధాలమ్మ అమ్మవార్లకి భక్తులు ఆషాఢ మాసం సందర్భంగా సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఉదయం నుంచి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు, స్వీట్లు, పండ్లు, పూలు తదితర మంగళ ద్రవ్యాలతో సారే సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# వైసీపీది అసమర్థ పాలన.

## నిరుద్యోగులను మోసం చేసేందుకే నేడు నాటకాలు: టీం మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 8 గోపాలపురం ప్రతినిధి.**

అధికారంలో ఉన్న 5 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేని వైసీపీ ప్రభుత్వం, నేడు నిరుద్యోగుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని టీం మద్దిపాటి తీవ్రంగా మండిపడింది.గోపాలపురం నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్ కుమార్ ప్రకటన విడుదల చేస్తూ వైసీపీ నేతలపై విమర్శలు గుప్పించారు. ప్రజలు గద్దె దించినా వైసీపీ నేతలకు ఇంకా వాస్తవాలు అర్థం కాలేదని, అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఏం చేశారో ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీని నిర్వహించి, అర్హత సాధించిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. త్వరలోనే మరో డీఎస్సీ నోటిఫికేషన్‌కు ప్రభుత్వం సిద్ధమవుతోందని చెప్పారు.



వైసీపీ పై విమర్శిస్తున్న గోపాలపురం నియోజవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్ కుమార్.

విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలతో నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తోందన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు, గత 5 ఏళ్లలో ఒక్క డీఎస్సీ ఎందుకు ఇవ్వలేకపోయారో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఉద్యోగం సాధించిన యువతే ఈ ప్రభుత్వ పనితీరుకు ప్రత్యక్ష సాక్ష్యమని, వాస్తవాలు ప్రజల ముందున్నందున ఇకపై నాటకాలతో మభ్యపెట్టలేరని స్పష్టం చేశారు. గోపాలపురంలో వైసీపీ నిర్వహిస్తున్న సభలు ప్రజా సమస్యల కోసం కాదని, కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమేనని టీం మద్దిపాటి తేల్చిచెప్పింది.

వైసీపీ నేతలకు టీం మద్దిపాటి ప్రశ్న

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వలేని మీరు.. ఇప్పుడు నిరుద్యోగుల పేరుతో ఎవరిని మోసం చేయాలనుకుంటున్నారు.? గోపాలపురం నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్ కుమార్ అనే ప్రశ్నించారు..

# జగ్గయ్యపేట ఎమ్మార్వో కార్యాలయంలో ఏళ్లుగా ఇసుక కుప్పలు!

## ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణమా? ఇసుక డంపింగ్ యార్డా?





**జనసముద్రం న్యూస్:ఆగస్టు 8**

జగ్గయ్యపేట పట్టణంలో. ప్రజలకు రెవెన్యూ సేవలు అందించాల్సిన జగ్గయ్యపేట ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో భారీగా ఇసుక కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఈ ఇసుక కుప్పలు ఎన్నో ఏళ్లుగా అక్కడే నిల్వ ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది నిత్యం తిరిగే ప్రాంగణంలో ఇంతకాలంగా ఇసుక కుప్పలు ఎందుకు తొలగించలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అసలు ఈ ఇసుక ఎక్కడి నుంచి వచ్చింది? ఏ కేసుకు సంబంధించినది? ఎవరి ఆధీనంలో ఉంది? ఎప్పటి నుంచి అక్కడ నిల్వ ఉంది? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఇసుకనునిబంధనలప్రకారంస్వాధీనంచేసుకున్నట్లయితే, దానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయా? సంబంధితఅధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించారా? ఇసుకను వేలం వేయాల్సి ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు? లేకపోతే ప్రభుత్వ ఆస్తిగా ఉన్న ఈ ఇసుకను ఇంతకాలం అక్కడే ఉంచడానికి కారణమేంటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

మరోవైపు, కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రంగా, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాల్సిన సమయంలో ఇసుక కుప్పలు, చెట్ల పొదలు, పిచ్చి మొక్కలతో కనిపిస్తున్న దృశ్యాలు అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**ప్రజల డిమాండ్:**

ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ఇసుక కుప్పలపై సమగ్ర విచారణ చేపట్టి, అవి ఎక్కడి నుంచి వచ్చాయి? ఎప్పటి నుంచి ఉన్నాయి? వాటికి సంబంధించిన రికార్డులు ఏమిటి? అనే వివరాలను అధికారులు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

అలాగే నిబంధనల ప్రకారం ఇసుకను తరలించడం లేదా తదుపరి చర్యలు తీసుకుని కార్యాలయ ప్రాంగణాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా శుభ్రపరచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

